ఆర్‌బిఐ/2006-07/211

డిజిబిఎ.ిఎడిడి. నెం.హెచ్ -**9741**/15-15-001/2006-07

జనరల్ మేనేజర్,

ప్రభుత్వ గణాంక శాఖ, ప్రధాన కార్యాలయం,

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండోర్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాటియాలా/స్టేట్ బ్యాంక్ ఆఫ్ బికనీర్ అండ్ జైపూర్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ సౌరాష్ట్ర/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ట్రావెన్‌కోర్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్/స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూర్/అలహాబాద్ బ్యాంక్/బ్యాంక్ ఆఫ్ బరోడా/బ్యాంక్ ఆఫ్ ఇండియా/బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర/కెనరా బ్యాంక్/సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/కార్పొరేషన్ బ్యాంక్/దేనా బ్యాంక్/ఇండియన్ బ్యాంకు/ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ /పంజాబ్ నేషనల్ బ్యాంక్/సిండికేట్ బ్యాంక్ /యుకోబ్యాంక్ /యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/విజయా బ్యాంక్/ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్.

ఆర్యా,

## సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకం, 2004
## గడువు ముగియక ముందే డిపాజిట్ చేసిన నగదును తీసుకున్న
## సందర్భంలో వడ్డీ చెల్లింపు-వివరణ

సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ పథకం, 2004 కు సంబంధించి, గడువు తేదీకి ముందస్తుగా డిపాజిటర్, నగదును బ్యాంకునుండి డ్రా చేసుకున్న సందర్భంలో వారికి చెల్లించవలసిన ఆటంక కాల పరిమితి వడ్డీని గురించి మాకు వినియోగదారుల నుండి అనేక సందేహాలు వస్తున్నాయి. ఈ అంశాన్ని వివరణకై భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖకు పంపగా, వారి లేఖ నెం. ఎఫ్. 15/8/2005/ఎన్.ఎస్./II తేదీ. మే 11, 2006 ద్వారా ఈ పథకం యొక్క నిబంధన 9(1) (ఎ)(బి) ప్రకారం, అపరాధరుసుము మొత్తాన్ని, గడువు ముగియక ముందే ముందస్తుగా బ్యాంకు నుండి డ్రా చేసుకున్న సమయంలో డిపాజిట్ మొత్తం నుండి మినహాయించడం, అనగా, అసలు మొత్తం నుండి అపరాధ రుసుమును తగ్గించడం జరుగుతుంది. అయినప్పటికీ డిపాజిట్ సొమ్ము ఆరోజు వరకు బ్యాంకు ఖాతాలోనే ఉండటం జరిగింది కనుక, గడువుతేదీకి ముగియకముందే డిపాజిట్‌ను రద్దు చేసుకున్న తేదీ వరకు డిపాజిట్ చేసిన సొమ్ము పై 9 శాతం వడ్డీ చెల్లించబడుతుందని వివరణ ఇచ్చింది

2. ఈ ప్రకటన పత్రంలోని అంశాలు, పైన తెల్పిన పథకాన్ని అమలు పరుస్తున్న, మీ బ్యాంకు యొక్క అధికృత శాఖలన్నింటికీ తెలియపరచవలసి ఉంటుంది.

3. ఈప్రకటన పత్రం అందినట్లు తెలియజేయండి.

మీ విశ్వాస పాత్రుడు

(బాలు కె.)

డిప్యూటీ జనరల్ మేనేజర్